


A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ | పేజీలు : 12 | సంపుటి : 5 | సంచిక : 222-223

# ఆఫ్ఘాన్‌లో 10 మంది వైద్య బృందం కాల్చివేత

ఆఫ్ఘనిస్థాన్ తీవ్రవాదులు ఎనిమిది మంది విదేశీ మిషనరీ వైద్యులను, ఇరువురు ఆఫ్ఘన్ వైద్య సహాయకులను దారుణంగా కాల్చి చంపారు. విదేశీ మిషనరీలన్న ఒకే ఒక కారణంతో వీరిని పొట్టన బెట్టుకున్నారు. వీరిలో కొందరు సుమారు మూడు దశాబ్ధాలుగా ఇక్కడ వైద్య సేవలందిస్తున్నారు. ఆఫ్ఘాన్‌లోని అన్ని ప్రాంతాలూ తిరిగి *(మిగతా3లో)*

## ఏలూరులో బిషప్ ములగాడ విగ్రహం

### ఆవిష్కరించిన మంత్రి వట్టి వసంత్



ఒక క్రైస్తవ సంఘ నాయకుని సేవలను గుర్తించి ప్రభుత్వం విగ్రహావిష్కరణకు అంగీకరించడం క్రైస్తవులందరూ ఆనందించదగిన విషయం.

విగ్రహావిష్కరణ పట్ల ఏలూరు పాస్టర్స్ కౌన్సిల్ హర్షం.

**(వార్త 4లో, దృశ్యమాలిక 8లో)**

పాఠకులకు, ప్రకటన కర్తలకు, ప్రార్థనాపరులకు, విశ్వాసులెల్లరకు మరియు విమర్శకులకు

**64వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

నిజ స్వాతంత్ర్యం అనుగ్రహించు ప్రభువైన యేసు క్రీస్తు కృప మీ ఎల్లరకు తోడైయుండును గాక!

*-ఎడిటర్ మరియు సిబ్బంది, క్రైస్తవ సమాజం'*




## ఘనంగా జరిగిన బిషప్ క్రిస్టాఫర్ కుమారుని వివాహం



భీమవరం (ప॥గో॥జిల్లా) : ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ సంఘం పూర్వ బిషప్ వి. ఇ. క్రిస్టాఫర్ కుమారుని వివాహం అత్యంత వైభవంగా జరిగింది.

**(విశేషాలు 3లో...)**




రాజమండ్రి క్రిస్టియన్ మిషనరీ బ్రదర్ కె. ప్రభాకర్ రావు గార్ని వైయంసిఎ - సౌత్ఈస్ట్ ఇండియా రీజియన్ వారు 'రీజినల్ క్రిస్టియన్ ఎంఫసీస్ కమిటి' చైర్మెన్‌గా 2010-2012 సం॥ నకు నియమించిన శుభ తరుణంలో వారికివే మా హృదయపూర్వక శుభాభినందనలు.

వారికి ఇవ్వబడిన అధికారం ప్రకారము ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని YMCA ల పరిధిలో క్రీస్తు సువార్తను ప్రకటించే కార్యక్రమాన్ని మరియు World Week of Prayer యొక్క Booklets ను తర్జుమా చేసి అన్ని YMCA లకు అందజేయుట, అన్ని అభివృద్ధి కార్యక్రమములు జరిగించుట, రీజినల్ కౌన్సిల్, ఎగ్జిక్యుటివ్ సమావేశములకు మంచి మంచి Thems ని అందించుట, రీజినల్ కమిటీ వారి ఆమోదముతో అభివృద్ధి కార్యక్రమములు చేపట్టి, దేవుడు వీరికిచ్చిన అపార జ్ఞానముతో, తలాంతులతో మన రాష్ట్రములో ఉన్న YMCA లను అన్ని విధాల అభివృద్ధిపరచి YMCA వ్యవస్థాపకులు జార్జి విలియమ్స్(ఇంగ్లాండ్) గారి ఆశయాల ప్రకారం అనేక మంది యౌవనస్తులను YMCA ద్వారా క్రీస్తువైపు త్రిప్పెదరని ఆశిస్తూన్నాము.

| | |
|---|---|
| EAR Aided High School<br>EAR Aided Elementary School<br>BEM Aided Elementary School | Mercy Colony,<br>Kothamuru Staff<br>Cell : 9848428881 |



# బిషప్ వర్థంతి సభలో కలకలం రేపిన ప్రసంగం

## ములగాడపై పరోక్ష విమర్శలు చేసిన ఫాదర్ బెల్తాజరు

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : ఆగష్టు 16న జరిగిన బిషప్ జాన్ ములగాడ జ్ఞాపకార్థ కూడికలో వికార్ జనరల్ ఫాదర్ బెల్తాజరు మాట్లాడిన మాటలు ఆర్సీయం విశ్వాసుల్లో ఆగ్రహావేశాలను కలిగించాయి. మరణించిన వ్యక్తి కోసం నాలుగు మంచి మాటలు చెప్పడానికి బదులుగా పరోక్ష విమర్శలు గుప్పించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేసారు. ఆయన ప్రసంగం రోమన్ క్యాథలిక్ వర్గాలలో కలకలం రేపింది. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సహితం బిషప్ ములగాడ సేవలను, ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడగా బెల్తాజరు మాత్రం సుమారు 30 నిమిషాలు పైగానే మాట్లాడి ఆహుతులందరినీ అసహనానికి గురిచేసారని సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరు చర్చించుకున్నారు. ఒక దశలో ఏలూరు పీఠంలో దివంగత బిషప్ జాన్ ములగాడ పాద ముద్రలు ఏమీ లేవని చెప్పి పొంతన లేని ఉదాహరణలు చెప్పారు. ఫాదర్‌లు, సిస్టర్లు బిషప్ అభిమానులు బెల్తాజరు వ్యాఖ్యలపై తీవ్ర అసంతృప్తి చెందినట్లు సమాచారం. వాస్తవానికి ములగాడ కుల మతాలకు అతీతంగా పేదవారు ఎక్కడైతే ఉన్నారో వారందరికీ శాస్వత ప్రాతిపదికన ఉపకారం చేశారు. ఆయన వల్ల లబ్ధిపొందినవారు దేశ వ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్నారు. బిషప్ బ్రతికి ఉన్న దినాల్లో ఆయనకు కోపం వచ్చి 'స్టుపిడ్' అన్నారనే మాటను కూడా ఈ వేదికపై జ్ఞాపకం చేయటం అభిమానులకు రుచించలేదు. ఫాదర్ బాల, ఫాదర్ మోజెస్ దయాసిస్‌కి రెండు కళ్ళుగా ఉండి బిషప్ జ్ఞాపకార్థ కూడికను విజయవంతం చేయటంలో సఫలీకృతులయ్యారని చెప్పాలి. భవిష్యత్తులో వికార్ బల్తాజరు మాటలు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయో వేచి చూడాల్సిందే.

# కళ్యాణ వేదిక

*Marriage is honourable in all* Heb. 13:4

### వధువు కావలెను

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 32 | వయస్సు : 25+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : MBA | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : Own Business (Printing Press) | ఉద్యోగం : పట్టింపు లేదు |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9966165620, 9290586658) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 26 | వయస్సు : 20+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., M.A., B.Ed., | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : Lecturer in Degree & P.G College, Bhimavaram | ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం |
| కులము : మాదిగ(క్రిస్టియన్) | కులము : మాదిగ(క్రిస్టియన్) |

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 35 | వయస్సు : 26+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : ఎరుపు | రంగు : -- |
| విద్య : LOMM | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : V. VIP Photographer & Journalist | ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (994998577) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 21+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.3"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : Diploma in Engineering | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : స్వంత వ్యాపారం (ఉద్యోగం అవసరం లేదు) | ఉద్యోగం : -- |
| కులము : పద్మశాలి(క్రిస్టియన్) | కులము : -- |

### వరుడు కావలెను

| వధువు వివరములకు : (9866734250, 9491718283) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 29 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : B.Sc., Diploma in Computers | విద్య : ఏదైనా డిగ్రీ/థియోలాజికల్ స్టడీ |
| ఉద్యోగం : ప్రైవేటు స్కూల్ టీచర్ | ఉద్యోగం : దైవసేవకులు/సేవ పట్ల ఆసక్తి గలవారు |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9966165620, 9290586658) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 28+ |
| ఎత్తు : 4'.9" | ఎత్తు : 5'+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : M.Tech | విద్య : MCA or M.Th., |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : ఏదైనా మంచి ప్రొఫెషన్ |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : సేవాదృక్పథం కలిగిన వైద్యులైవుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి. మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పంపించండి. సులువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.
అడ్రస్ : కళ్యాణవేదిక, c/o. 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా

# విశ్వాసులకు 'క్రైస్తవ సమాజం' లాంటి పత్రిక చాలా అవసరం

## రిటైర్డ్ ఇనెస్పెక్టర్ జనరల్ ఆల్ప్రెడ్

*డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప॥గో॥జిల్లా*

ప్రస్తుత పరిస్థితుల్లో 'క్రైస్తవ సమాజం' లాంటి పత్రిక క్రైస్తవులకు ఎంతో అవసరమని రిటైర్డ్ ఇనెస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి. ఆల్ఫ్రెడ్ అన్నారు. దివంగత బిషప్ జాన్ ములగాడ ప్రథమ జ్ఞాపకార్థ కూడికకు ఏలూరు విచ్చేసిన ఆల్ఫ్రెడ్‌ను 'క్రైస్తవ సమాజం' ప్రతినిధి పలకరించగా పలు ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. క్రైస్తవులకు సంబంధించి చాలా పత్రికలున్నాయి. కాని అటు వార్తలు, ఇటు ఆధ్యాత్మిక అంశాలు సమ పాళ్ళలో అందిస్తున్న పత్రిక 'క్రైస్తవ సమాజం' అన్నారు. క్రైస్తవులకు ఒక న్యూస్ ఛానెల్ కూడా ఎంతో అవసరమని, సంఖ్యాపరంగా చూస్తే మన సమాజం చాలా చిన్నదని, అందరం ఐక్యతతో ఉంటే ఏమైనా సాధించుకోచ్చన్నారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి తెచ్చి ప్రభుత్వానికి తెలియపర్చాలని హితవు పలికారు. క్రిస్టియన్ మైనారిటీ సంస్థ ద్వారా క్రైస్తవులకు ప్రభుత్వం అందించే పలు పథకాలను గ్రామ స్థాయిలోని క్రైస్తవులకు కూడా తెలిసేటట్లు ప్రచారం చెయ్యాలని, ఆ దిశగా చర్యలు చేపట్టేలా సంస్థతో చర్చలు జరుపుతున్నామన్నారు. యెరూషలేము యాత్ర, చర్చి నిర్మాణాలకు సంబంధించిన అంశాలు ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నాయని, వాటి విషయమై మనమంతా భారంతో ప్రార్థించాలని కోరారు. అలాగే కె.జి నుండి పి.జి మరియు ఉన్నత చదువులకు ప్రభుత్వం అందించే రాయితీలు, స్కాలర్షిప్పులు ఉపయోగించుకొని ఉన్నత చదువులు అభ్యసించి క్రైస్తవ విద్యార్థినీ విద్యార్థులు అభివృద్ధిలోనికి వచ్చి తమ పొరుగువారికి సాయపడాలన్నారు. 'క్రైస్తవ సమాజం' లాంటి పత్రిక ద్వారా సమాజానికి మేలు జరగాలని హితవు పలికారు.

# కోటి సువార్త కరపత్రికలు తెలుగువారికి పంచాలని 'ఆశ'యం

## 'క్రైస్తవ సమాజం'తో రెవరెండ్ డా॥ సజీవరావు

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : సుమారు ఎనిమిది కోట్లు జనాభా గల మన తెలుగువారిలో కనీసం కోటిమందికైనా సువార్త కరపత్రికలు పంచాలని తన ఆశ, ఆశయమని బైబిల్ మిషన్ ఉపాధ్యక్షులు రెవరెండ్ డా॥ పాకెర్ల సజీవరావు 'క్రైస్తవ సమాజం'తో అన్నారు. ఒక ప్రణాళికతో ముందుకు వెళుతూ ప్రతినెల ఏదో ఒక ప్రాంతంలో సువార్త దండయాత్ర చేపట్టి వీధులగుండా సువార్త ప్రకటించుకుంటూ కరపత్రికలు పంచుతూ వెళుతున్నామన్నారు. కొద్ది నెలల క్రితం మొదలైన ఈ సువార్త ఉద్యమంలో ఇప్పటికే తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఖమ్మం జిల్లాల్లోని పలు ప్రాంతాలలో సువార్త దండయాత్రలు చేసి సుమారు 4 లక్షల సువార్త కరపత్రికలు పంచడం జరిగిందన్నారు. ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్నదైనప్పటికీ దేవుడు తన సమయానుకూల సహాయాన్ని అందించి ఆయన పని ఆయనే చేసుకుంటున్నారన్నారు. ఇంకా ఈ పనిలో అనేక ప్రాంతాలు తిరగవలసి ఉందని వివిధ ప్రాంతాలకు బృందంగా వాహనాలపై చేరుకొని అక్కడ నుండి కాలినడకన, కొన్ని చోట్ల వాహనాలలోను తిరుగుతూ సువార్త ప్రకటించడం, కరపత్రికలను పంచడం జరుగుతున్నదని సజీవరావు తెలిపారు. లక్షలాది రూపాయిలు ఖర్చు కాగల ఈ పరిచర్యలో కొంత మంది దేవుని ప్రేరణ మేరకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పాలిభాగస్తులవుతున్నారని అట్టివారికి దేవుడు తప్పక ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తారని ఆయన తెలిపారు. ఈ పరిచర్య కొరకు ప్రతి ఒక్కరు ప్రార్థించవలసినదిగా ఆయన కోరారు.

**మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చేయండి.**
**వివరాలకు : ఎడిటర్, 'క్రైస్తవ సమాజం',**
**11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం - 534 275, ప॥గో॥జిల్లా.**

# సమర్పణ గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

'క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి యుండుడి' అంటూ అపోస్తలుడైన పౌలు ఫిలిప్పీ సంఘానికి వ్రాసిన మాటల్లోని విస్తారమైన అర్థాన్ని బట్టి తాను కూడా ఏదో ఒక త్యాగపూరితమైన సేవ సమాజానికి చేయాలన్న వాక్యానుసారమైన సంకల్పంతో, విశ్వాసంతో 2001 సంవత్సరంలో కాకినాడ పట్టణంలో పరిచర్యను ప్రారంభించారు సహోదరులు కె.వి.రావు. భౌతికంగా అంధుడైనప్పటికి ఆత్మీయంగా తన ముందున్న దర్శనాన్ని స్పష్టంగా చూడగలిగారు. అందుకే తనలాంటి అంధులకు సహాయపడాలన్న తపనతో అంధులైన బాలబాలికలకు విద్యను బోధిస్తూ దేవునియందు వారిని పెంచుతూ ప్రార్థనాపూర్వకంగా లభించిన కానుకలతో వారికి ఉచితంగా భోజన, వసతి, దుస్తులు, వైద్యం, విద్య, సంగీతం, క్రీడలయందు శిక్షణనిస్తూ వారి మనో వికాసానికి, ఆత్మీయ పునాదికి శత విధాల ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఈ పరిచర్యను చూసిన అనేక మంది దాతలు ముందుకు వచ్చి 5వందల చ॥గ॥ స్థలమును ఇవ్వడమే కాకుండా ఆ స్థలంలో 70 లక్షల రూపాయిలు ఖర్చు చేసి ఒక భవనాన్ని కూడా నిర్మించి ఇచ్చిన విషయాన్ని 'క్రైస్తవ సమాజం' గత సంచికలో ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇందు నిమిత్తమై సహో॥ రావు దేవునికి స్తుతులు చెల్లిస్తూ పాఠకులకు మరో విన్నపాన్ని తెలియజేస్తున్నారు.

అదేమిటంటే ఈ సంస్థకు ఆర్థికపరమైన వనరులతోబాటు పరిచర్యచేయు సమర్పణ కలిగిన పరిచారకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు ఇతర పనివారు ఎంతో అవసరమని తెలియజేసారు. ప్రస్తుతము ఇక్కడ అంధ బాలబాలికల మధ్య పనిచేయుటకు ఇష్టపడే ఒక స్వీపర్, ఒక వంట మనిషి, ఇద్దరు బి.ఎ., బి.ఇడి., ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఇంటర్, టి.టి.సి కనీస విద్యావంతులైనవారు, ఈ పరిచర్యలో పాల్గొనాలనే అభిరుచి కలిగినవారు ఎవరైనను సంప్రదించవచ్చునని, మిగిలిన వివరాలకు వెంటనే ఈ క్రింది చిరునామాలో సంప్రదించవచ్చునని కె.వి. రావు తెలిపారు.

**చిరునామా :** బ్రదర్ కె.వి.రావు, గుడ్‌న్యూస్ సర్వీస్ ఫర్ ది బ్లైండ్, గ్రీన్ ఫీల్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ వి.హెచ్., డోర్ నెం. 5-152/సి, పోర్ట్ రోడ్, రేపాక గార్డెన్స్, అచ్చంపేట జంక్షన్, కాకినాడ-5. తూ॥గో॥జిల్లా
ఫోన్ : 0884-2307909, సెల్ : 9885366599

**ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్కపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua**

**'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com**

# సంపాదకీయం

వేపూరి శామ్ సుధాకర్

## దాసత్వంలో స్వాతంత్ర్యం!

టైటిల్ ఆశ్చర్యంగా ఉంది కదూ! కాని ఇది ముమ్మాటికీ నిజం!! పేరుకు స్వతంత్ర భారతావనిలో నివశిస్తున్నా అనేక అదృశ్య, అవ్యక్త బానిసత్వపు సంకెళ్ళు మనలను చుట్టబెట్టుకునే ఉంటాయి, కులం, మతం, ధనం, అధికారం, హోదా తదితరమైన వాటి క్రింద నలిగిపోయే వారు ఎంతో మంది ఈ స్వతంత్ర భారతావనిలో ఉన్నారు. కాని వారికి స్వాతంత్ర్యం వచ్చిందా అని ఎవరైనా అడిగితే వచ్చిందనే చెబుతారు.

అలాగే క్రీస్తుకు మనం దాసులమైపోతే పొందే స్వాతంత్ర్యం అసలు సిసలైన స్వాతంత్ర్యం అని బైబిలు గ్రంథంలో ఆయన భక్తులైన అపోస్తలులు సంఘాలకు పత్రికలు వ్రాస్తూ అనేక చోట్ల ఈ విషయాన్ని ప్రస్తావిస్తారు. తమను తాము పరిచయం చేసుకోవలసి వచ్చినప్పుడు క్రీస్తు దాసుడనని ఎక్కువగా చెప్పకునేవారు. వారు పాపపు దాస్యం నుండి క్రీస్తు దాస్యంలోనికి వెళ్ళి అనుభవించిన నిజ స్వాతంత్ర్యాన్ని మనం కూడా పొందుకోవాలని హెచ్చరించారు.

మన చుట్టూ ఉన్న అనేకులు క్రీస్తు అనుగ్రహించే నిజ స్వాతంత్ర్యం గూర్చి తెలియక, అవగాహన లేక, క్రైస్తవులుగా మారటమంటే ఏదో మతం ముసుగులోకి వెళ్ళిపోతామని భావిస్తూ ఈ లోకంలో దొరికే తాత్కాలిక ఆనందాలు అనుభవిస్తూ స్వాతంత్ర్యంలోనే బ్రతుకుతున్నామని భ్రమించేవారికి క్రీస్తు తన రక్షణ కార్యం ద్వారా ఈలోకంలోను, రాబోవు లోకంలోను అనుగ్రహించే నిజ స్వాతంత్ర్యాన్ని గురించి తెలియజెప్పాల్సిన బాధ్యత క్రైస్తవుల మైన మన ఒక్కొక్కరిపైనా ఉంది. ఆ విధంగా ప్రకటించే కృపను పరిశుద్ధాత్ముడు మనందరికీ దయచేయునుగాక!

# క్రైస్తవ ఉద్యమం

(క్రైస్తవ ప్రక్షాళన-రాజకీయ ప్రాధాన్యం-సమస్యల పరిష్కారం)

- క్రైస్తవులకు కుల బేధాలు లేవు.
- క్రైస్తవుల ఉనికిని రాష్ట్రంలో కాపాడండి.
- చట్ట సభలలో క్రైస్తవులకు చోటు కల్పించండి.
- రికార్డెడ్‌గా క్రైస్తవులమని చెప్పుకునే వారికే క్రైస్తవ సంస్థలలో ప్రాధాన్యం ఇవ్వండి.
- క్రీస్తును నమ్ముకొండి – అమ్ముకోకండి.
- ఈ లోక రిజర్వేషన్ల కొరకు క్రైస్తవ్యాన్ని ఫణంగా పెట్టకండి – పరలోకంలో రిజర్వేషన్లు లేవని గమనించండి.
- రాష్ట్రంలోని క్రైస్తవులారా – ప్రపంచంలోని క్రైస్తవుల గుంపులో చేరండి.
- క్రీస్తును నమ్మినవారు ప్రపంచానికి వెలుగుగా బ్రతకాలి – క్రీస్తే సర్వలోకానికి వెలుగని చాటిచెప్పాలి.
- క్రీస్తు బోధలే ప్రపంచానికి ఆదర్శం – పరలోక రాజ్యానికి మార్గం.
- క్రీస్తును అంగీకరించినవారు, వెంబడించువారు – దళితులం, పేదలం, దిక్కులేనివారం, అట్టడుగువారం, అని చెప్పకం – క్రైస్తవునికి మార్గం, సత్యం, జీవం, అండ, దిక్కు, సమస్తం క్రీస్తేనని నమ్మండి.
- క్రైస్తవ డినామినేషన్లు ఎన్ని ఉన్నా మనందరి దేవుడు యేసేనని మరువకండి. ఐక్యతను చాటండి. తోటి క్రైస్తవులను ప్రేమించండి, గౌరవించండి, ఆదరించండి, చేరదీయండి.
- క్రైస్తవులారా ధనవంతులు కాకండి, దేవుని రాజ్యం పోగొట్టుకోకండి.

  క్రైస్తవులారా భూమి మీద స్థిర నివాసం ఏర్పరచుకోకండి – పరలోక రాజ్యంలో స్థిర నివాసం ఉందని మరువకండి.
- క్రైస్తవులమని చెప్పుకొనువారు – అన్యులకు ఆదర్శంగా బ్రతకండి.
- క్రైస్తవ దేవాలయాలను దొంగల గుహలుగాను, వ్యాపార కేంద్రాలుగాను చేయకండి.
- ఈ ఉద్యమానికి విరాళాలు ఇవ్వకండి! మీ ప్రార్థనలే ఈ ఉద్యమానికి ఊపిరి!!
- క్రైస్తవుల అభివృద్ధి కొరకు వివిధ రకాల సేవల కొరకు పాశ్చ్యాత్య దేశాల నుండి వస్తున్న డబ్బుతో విలాసవంతమైన జీవనం గడపకండి. ఆత్మీయంగా మీ కడపటి స్థితి మొదట స్థితికంటే ఘోరం చేసుకోకండి.
- మీ సంస్థల యొక్క పూర్తి వివరాలు, గుట్టు రట్టుచేసి, ఈ లోక ప్రభుత్వాధికారులకు, న్యాయస్థానాలకు, పరలోకంలో ఉన్న దేవుని ముందుకు ప్రార్థనల ద్వారా వెలుగులోనికి తెచ్చి క్రైస్తవులందరికి మేలు జరిగే విధంగా మేము ప్రయత్నిస్తాం. మీ దగ్గరలోని క్రైస్తవ సంస్థలలోని నేరాలను, ఘోరాలను మాకు రాయండి. మీకు అండగా మేము నిలుస్తాము.

**సంప్రదించండి :**

**18 నుండి 21 సంవత్సరముల మధ్య వయస్సుగల క్రైస్తవ యువతీ యువకులు,**

**ప్రార్థనాపరులు, బ్రతికితే క్రీస్తు కొరకు బ్రతకాలని, చనిపోతే క్రీస్తు వద్దకు వెళతాననే నిరీక్షణ గల వారు మమ్మల్ని సంప్రదించండి. మిమ్ములను తీర్చిదిద్ది సరైన క్రైస్తవ మార్గంలో నడిచేటట్లు చేస్తాం!!!**

**క్రైస్తవునికి ఎటువంటి సమస్య వచ్చినా ఆకాశమందు దేవుడు, భూమి మీద మేము ఉన్నామని జ్ఞాపకం చేసుకోండి.**

**మీ సమస్యలను, అభిప్రాయాలను, సూచనలను మాకు వ్రాయండి.**

**క్రైస్తవ ఉద్యమంలో చేరండి!**
**నిజమైన క్రైస్తవులుగా బ్రతకండి!!**



- **టి. జాన్ గెర్షోన్ శ్రీనివాస రావు**
వ్యవస్థాపక అధ్యక్షులు
'క్రైస్తవ ఉద్యమం', హైదరాబాద్
**సెల్ : 9849951262, 9963675041, 9000724943**

# భూదిగంతాలు

అంతర్జాతీయ వార్తలు

## ఆఫ్ఘాన్‌లో 10 మంది వైద్య బృందం కాల్చివేత

***(మొదటి పేజీ తరువాయి)*** వైద్యసేవలందిస్తున్నారు. కనీసం పళ్ళు తోముకునే టూత్ బ్రష్ ఎలా వుంటుందో కూడా తెలియని ప్రజల మద్యకు వెళ్ళి అక్కడి పిల్లలకు, పెద్దలకు దంత వైద్య సేవలందించి అక్కడి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వీరంతా సేవలందిస్తున్నారు. అలాగే నేత్ర వైద్యం కూడా వీరు ఉచితంగానే దశాబ్ధాల తరబడి అందజేస్తున్నారు. అయినప్పటికీ తాలిబన్ తీవ్రవాదులకు ఇవేమీ అక్కర లేదు, కేవలం వీరు అక్కడి ప్రజలను క్రైస్తవ మతంలోని మార్చేస్తున్నారేమోనన్న అపోహ ఒక్కటి చాలు. ప్రాణాలకు.. మిషనరీల ప్రాణాలకు విలువే ఉండదు.



ఉత్తర ఆఫ్ఘాన్‌లోని క్రైస్తవ మిషనరీలను చంపుతామని తీవ్రవాదులు హెచ్చరించడంతో ఆగష్టు 6వ తేదిన ఆఫ్ఘాన్ సైనికులతో కలసి పెట్రోలింగ్ చేస్తున్న అమెరికా సైనికులు



**తాలిబన్ తీవ్రవాదుల చేతుల్లో చంపబడిన వైద్య బృందంలోనివారు వీరే (పై వరుసలో ఎడమ నుండి) గ్లెన్ ల్యాప్, టామ్ లిటిల్, డేన్ టెర్రీ, థామస్ గ్రామ్స్, చెరిల్ బెక్కెట్, బ్రెయన్ కార్డెరెల్లీ, డా॥ వూ, డేనియెలా బెయర్, మహరమ్ ఆలీ జావెద్.**

ఆగష్టు 5వ తేది ఉదయం 7:30–8:30 గంటల మధ్యలో వీరిని తీవ్రవాదులు కాల్చి చంపారని ప్రత్యక్ష సాక్షియైన వైద్య బృందానికి డ్రైవర్‌గా వ్యవహరిస్తున్న సఫియుల్లా అనే వ్యక్తిని మాత్రం తాలిబన్లు ప్రాణాలతో విడిచిపెట్టారు. మృతి చెందినవారిలో ఒకరు బ్రిటన్, ఒకరు జర్మనీ, ఇద్దరు ఆఫ్ఘన్‌కు చెందినవారు కాగా మిగతా ఆరుగురు అమెరికాకు చెందినవారని వార్తా సంస్థలు తెలిపాయి. విలువైన ఉద్యోగాలను, సంపాదనను, సౌఖ్యాలను త్యజించి దయనీయ స్థితిలో మగ్గిపోతున్న ఆఫ్ఘన్‌లకు దశాబ్ధాలుగా ఉచిత సేవలందిస్తున్న వీరు కేవలం క్రైస్తవులైనందుకు తాలిబన్ బుల్లెట్లకు బలికావలసి వచ్చింది.

## మదర్ థెరిసా జ్ఞాపకార్థం నాణెం విడుదల



నిస్వార్థ సేవకు నిర్వచనంగా తన జీవితాన్నే మలిచి ప్రపంచంలోని కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచిన మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆగష్టు 28వ తేదిన న్యూ ఢిల్లీలో ఒక నాణేన్ని భారత ప్రభుత్వం విడుదల చేస్తోంది. భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఈ నాణేన్ని ఒక పబ్లిక్ మీటింగ్‌లో విడుదల చేస్తారు.

ప్రభుత్వం ఇస్తున్న ఈ అరుదైన గౌరవానికి ఎంతగానో సంతోషిస్తూ కేథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా అధికార ప్రతినిధి ఫాదర్ బాబు జోసెఫ్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




కడప జిల్లా పులివెందు జీసస్ ఛారిటీస్ ప్రాంగణంలో ఇటీవల జరిగిన హగ్గయి ఇనిస్టిట్యూట్ వారి 'క్రిస్టియన్ లీడర్షిప్ ఫర్ ఇవాంజలిజమ్' అంశంపై ఆగష్టు 5 నుండి 7త తేది వరకు జరిగింది. ఈ సదస్సు ఎంతో ఆశీర్వాదకరంగా జరిగిందని సదస్సులో యాంకర్ పర్సన్‌గా వ్యవహరించిన గుత్తుల సాల్మన్ దొర తెలిపారు.

## ఘనంగా జరిగిన బిషప్ క్రిస్టాఫర్ కుమారుని వివాహం

***(మొదటి పేజీ తరువాయి)*** ఎయిల్‌సి పూర్వ బిషప్ డా॥ వి.యి. క్రిస్టాఫర్, శ్రీమతి మణి కుమారి దంపతుల జ్యేష్ట కుమారుడు జెస్సీ డాసన్, నర్సాపురం వాస్తవ్యులు అద్దంకి రాజరత్నం దంపతుల ఏకైక కుమార్తె మేరీ మనోరంజని ల వివాహం ప॥గో॥జిల్లా భీమవరంలోని ప్రతిష్ఠాత్మక రూపాంతర దేవాలయంలో జూలై 21వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు సినడ్ బిషప్ కె. ఫ్రెడ్రిక్ పరదేశిబాబు చేతులమీదుగా జరిగింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ వివాహ మహోత్సవానికి అనేక మంది క్రైస్తవ నాయకులు, లూథరన్ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలందజేశారు.

అనంతరం 22వ తేది గురువారం సాయంత్రం 6 గంటలకు నర్సాపురం హైవే ఇన్ ఎసి కళ్యాణ మండపంలో రిసెప్షన్ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.

నూతన గృహస్త జీవితంలో వీరిరువురు బహుగా ఫలించి అభివృద్ధి పొంది దేవునికి, సంఘానికి, సమాజానికి ఆశీర్వాకరంగా ఉండునట్లు ప్రార్థన చేద్దాం.

# ఘనంగా జరిగిన బిషప్ జాన్ ములగాడ జ్ఞాపకార్థ కూడిక

## ములగాడ జ్ఞాపకార్థం ప్రత్యేక సావనీర్ విడుదల

డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప॥గో॥జిల్లా

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : రోమన్ క్యాథలిక్ ఏలూరు పీఠం మొట్టమొదటి పీఠాధిపతులు దివంగత జాన్ ములగాడ ప్రథమ జ్ఞాపకార్థ కూడిక ఆగష్టు 16వ తేదిన స్థానిక అమరోద్భవి కెథడ్రల్ ప్రాంగణంలో అత్యంత ఆశీర్వాదకరంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు దైవజనులు, ఆర్సీయం బిషప్‌లు, ఫాదర్లంతా జాన్ ములగాడ చేసిన సేవలను కొనియాడారు. బిషప్ జాన్ ములగాడ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు ఏలూరు పీఠానికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని సాధించాయని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆయన చేసిన సేవలు మరపురానివన్నారు. వైద్య విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి బిషప్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఆయన సేవలు కేవలం ఒక్క జిల్లాకే పరిమితం కాకుండా పలు జిల్లాలలో వీరు అందించిన సేవలు శ్లాఘనీయమన్నారు. ఆధ్యాత్మిక బోధనలతోబాటు సమాజ సేవలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలవారికి ములగాడ చేసిన సేవలు చాలా గొప్పవని గుర్తుచేసుకున్నారు. కుల మతాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతివారినీ ఆదరించి, అభిమానించి సహాయపడేవారన్నారు. ఆయన స్వగ్రామమైన తూ॥గో॥జిల్లా మర్రివీడు గ్రామాన్ని సార్థకం చేస్తూ 'మర్రివీడు మహర్షి' గా గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆయన చేతులమీదుగా ఏ కార్యక్రమం ప్రారంభించినా అది ఎంతో విజయవంతంగా కొనసాగుతుందనడానికి ఉదాహరణ 'ఛైల్డ్ లైన్', 'ప్రేమాన్విత', మానసిక వికలాంగుల పాఠశాల, వృద్ధాశ్రమాలు ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తూ పురోగమిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ములగాడ జ్ఞాపకాలతో కూడిన సావనీర్‌ను ఇన్‌చార్జ్ బిషప్ మల్లవరపు ప్రకాష్ ఆవిష్కరించారు. అలాగే బిషప్ ములగాడ జీవిత చివరి ఘట్టాల వీడియో సి.డి ని ఏలూరు శాసన సభ్యులు ఆళ్ళ నాని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు చింతలపూడి ఎమ్మెల్యే మద్దాల రాజేష్, గుంటూరు జిల్లా కలెక్టర్ రామాంజనేయులు, రిటైర్డ్ ఇనెస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి.ఆల్ఫ్రెడ్, జిల్లా ఎస్పీ రవివర్మ, నగర మేయర్ తాడిగడప రామారావు తదితరులు కూడా పాల్గొవడం విశేషం. కార్యక్రమానికి ఫాదర్ బాల నాయకత్వం వహించి విజయవంతం చేశారు.

**విగ్రహావిష్కరణ :** స్థానిక గ్జేవియర్‌నగర్‌లో బిషప్ జాన్ ములగాడ విగ్రహాన్ని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి వట్టి వసంత్‌కుమార్ ఆగష్టు 15న ఆవిష్కరించారు. దళితజాతికి చెందిన బిషప్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నగరంలోని క్రైస్తవ విశ్వాసులు హర్షం వ్యక్తం చేసారు. ఈ విగ్రహం ఏర్పాటుకు సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ ఫాదర్ బాల విశేష కృషి చేశారు. ఏలూరు ఆర్సీయం పీఠానికే వన్నె తెచ్చిన మహనీయుడు బిషప్ ములగాడ అని మంత్రి అన్నారు.

**బిషప్ విగ్రహం ఏర్పాటు పట్ల పాస్టర్స్ కౌన్సిల్ హర్షం :** దివంగత బిషప్ జాన్ ములగాడ విగ్రహాన్ని నగరంలో ప్రతిష్ఠించడం పట్ల 'సిటీ పాస్టర్స్ కౌన్సిల్' సభ్యులు కారుపాటి శాంతి సాగర్, ఎబినేజర్ శాస్త్రి, జీవన్‌కుమార్, సర్వేపల్లి జాన్సన్, జయరాజు, రాజ్‌కుమార్ తదితరులు ఆనందం వ్యక్తపరిచారు. ఒక క్రైస్తవ నాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి క్రైస్తవుల ప్రాబల్యాన్ని పెంపొందిచారని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన నాయకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రోమన్ క్యాథలిక్ సంస్థల కోసం ప్రార్థిద్దాం.

*(బిషప్ ములగాడ విగ్రహావిష్కరణ దృశ్యమాలిక 8లో..)*

**'క్రైస్తవ సమాజం' పత్రిక మీ ఇంటి వద్దకు రావాలంటే!**

**రూ.150/-లు సంవత్సర చందా చెల్లించండి.**

**అడ్రసు : 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం - 534 275 సెల్ : 99630694848**

**స్థలాభావం వల్ల గత సంచికలో ప్రకటించిన కొన్ని శీర్షికలను ప్రచురించలేకపోతున్నందుకు చింతిస్తున్నాము. పూర్తి సమాచారంతో వచ్చే సంచికలో తప్పక ప్రచురించగలమని సవినయంగా తెలియజేసుకుంటున్నాము. - సం.**

### సామాన్య సేవకుడు - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు

# గన్నవరం రీజియన్‌కు రెవ. సుధాకర్ ఎన్నిక



కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో ఉన్న 'టీన్ మిషన్' వ్యవస్థాపకులు రెవ.పి.సుధాకర్ గన్నవరం రీజియన్‌కి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2005 సంవత్సరం నుండి ఇదే క్లబ్‌కి ఉపాధ్యక్షునిగా ఉండి వివిధ కార్యక్రమాలు నిర్వహించిన వీరు ఈ ఏడాది జూలై 30న అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల కృష్ణా జిల్లాలోని పలు క్రైస్తవ సంఘాలే కాక ఇతర జిల్లాకు చెందిన సేవకులు, ఆయన అభిమానులు, సన్నిహితులు, వారి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సామాజిక సేవలో అతి సామాన్యునిగా జీవనం సాగిస్తున్న సుధాకర్ లాంటి వ్యక్తి లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులుగా ఎదగడం క్రైస్తవ లోకం సంతోషించదగిన విషయమని, ఈ ఆధిక్యత ద్వారా మరింత మంది పేద ప్రజలకు ఆయన సేవలందించగలరన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు. యౌవనస్తుల పరిచర్యలలో క్షణం తీరిక లేకుండా గడిపే ఈయనకు పదవులు నిర్వహించడం కష్టమైనప్పటికీ ఇలాంటి సేవా సంస్థల ద్వారా కూడా వాక్యాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళే అవకాశం ఉంటుందనే తలంపుతో ఈ పదవిని చేపట్టినట్లు తెలిసింది. గతంలో వీసీ గా ఉన్నప్పుడు రక్తదాన కార్యక్రమాలు, నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించారు. అలాగే మొక్కలు నాటే కార్యక్రమాలు చురుగ్గా చేసారు. ఈ ఏడాది మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. పిల్లలకు పుస్తకాలు, దుస్తులు తదితర అవసరాలు తమ క్లబ్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ ట్రైనింగ్ ఏర్పాటుచేసి చిన్న తరగతుల నుండే కంప్యూటర్ పట్ల అవగాహన కల్పిస్తామన్నారు. దశల వారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సుధాకర్ 'క్రైస్తవ సమాజం' ప్రతినిధికి చెప్పారు. ఈ సందర్భంగా ఏలూరు 'విన్ అవర్ నేటివ్' వ్యవస్థాపకులు రెవ. పి. జీవన్‌కుమార్ వారి బృందం సుధాకర్‌ను ప్రత్యేకంగా అభినందించి పూలమాలలతో సత్కరించారు. అన్నీ ఉండి నిరాడంబర జీవితం గడిపే పులిపాక సుధాకర్ పరిచర్యల నిమిత్తం, వారి కుటుంబం నిమిత్తం, 'టీన్ మిషన్' సేవల నిమిత్తం ప్రార్థన చేద్దాం.

# కాకినాడ సిటీ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

**కాకినాడ** (తూ॥గో॥జిల్లా) : కాకినాడ పాస్టర్స్ మరియు క్రైస్తవ నాయకుల సదస్సు గత నెల 13వ తేదిన విలియమ్స్ విద్యా సంస్థల మరియు విలియమ్స్ ఔట్‌రీచ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డా॥ ఎమ్ఎస్ విలియమ్స్ క్రిస్టియన్ ఔట్‌రీచ్ చర్చిలో నిర్వహించారు. రెవ. డా॥ విలియమ్స్ లూకా సువార్త 22:31 వచనాల నుండి మాట్లాడుతూ పేతురు జీవితాన్ని ముందుంచారు. పేతురు మొదట జాలరి, చివరికి తన జీవితాన్ని యేసు కొరకు తృణ ప్రాయంగా ఎంచాడు. అపోస్తలుడు అని ఎవరికి వారు బిరుదులు తగిలించుకోవడం కాదు గాని అపోస్తలుడైన పేతురును పోలి నడుచుకోవాలన్నారు. సేవకులు నేడు జల్లించబడుచున్న దినాల్లో ఉన్నారని వందలు, వేలు సంఘాలు కాదు విరిగి నలిగిన మనస్సు గల ఇద్దరు చాలు, బైబిల్‌ను వక్రీకరించి వివరించడం కాదు సత్యాన్ని బోదిద్దామని పిలుపునిచ్చారు.

ముఖ్య ప్రసంగికులు రెవ.డా॥ వై.పాపారావు యోహాను 3:16, 10:28,29, మత్తయి 16:24 వచనాలను వివరిస్తూ శిష్యులు గురువును అనుకరించాలని, దేవుని పనిలో డబ్బు ముఖ్యం కాదు, ఆ సమయానికి అవే వస్తాయి, వాటి విషయం ప్రభువు చూసుకుంటాడు కాని మనం నమ్మకంగా సేవచెయ్యాలన్నారు. రెవ. డా॥ ఎమ్ఎస్ విలియమ్స్ లక్ష మందికి బాప్తీస్మం ఇచ్చారని విన్నాను. ఇలాంటి దైవదాసులు కాకినాడలో వుండడం మనకు దీవెనకరమన్నారు.

సభాధ్యక్షులు రెవ. డా॥ పి.యేసురత్నం మాట్లాడుతూ కాకినాడ సిటీ పాస్టర్స్ ఐక్య ప్రార్థనా ఉద్యమంలో అందరూ పాల్గొనాలని అనారోగ్యంగావున్న నేను ప్రార్థనలో పాల్గొనగా దేవుడే స్వస్థపరిచారన్నారు. క్రైస్తవులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి, రెవ. జి.శ్యామ్‌బెన్ని, రెవ.డా॥ ఎన్.క్రిష్టాఫర్, రెవ. విలియమ్స్, రెవ.ఐజక్ బెనర్జీ, డా॥ రత్నకుమార్, రెవ. బిహెచ్‌వి మూర్తిరాజు. రెవ. వి.జయదీప్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు.



**శుభాకాంక్షలు**

లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపురం కు ప్రెసిడెంట్‌గా పదవీ బాధ్యతలు ఎంతో చక్కగా నిర్వహించి, 2010 ఆగష్టు 8వ తేదిన లైయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ మెంబర్‌గా 2010-2011 లో ఎన్నికై 'వొకేషనల్' విభాగానికి చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన

**లయన్ దాసరి దేవరాజు** గారికి

ఇవే మా హృదయపూర్వక అభినందనలు....



**రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి**
ఫౌండర్ & డైరెక్టర్
హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్
సరిపల్లి, నర్సాపురం



**రెవ. వి. యేసుపాదం**
ఫౌండర్ & డైరెక్టర్
కేథలీన్ హోమ్ మినిస్ట్రీస్
రుస్తుంబాద, నర్సాపురం



**రెవ. బి.సామ్యేల్ జాన్**
డైరెక్టర్
రీచ్ ద అన్ రీచ్డ్ మినిస్ట్రీస్
రుస్తుంబాద, నర్సాపురం



**సూర్యప్రకాశ్ కొండాపు**
ప్రొప్రయిటర్
ఇమ్మానుయేల్ హ్యాండిక్రాఫ్ట్స్
ఓఎన్‌జీసి వద్ద , నర్సాపురం



**డా॥ వి. బాబూరావు**
మెడికల్ ఆఫీసర్
బి.ఎల్. హాస్పిటల్
రుస్తుంబాద, నర్సాపురం



**రెవ. కె. సోలమన్‌రాజు**
డైరెక్టర్
టినెకె చిల్డ్రన్ హోమ్
స్టేషన్‌పేట, నర్సాపురం



**పాస్టర్ కె. మోజెస్**
ఫౌండర్ & పాస్టర్
కార్నర్‌స్టోన్ వొకేషనల్ జూ. కాలేజి
కార్నర్‌స్టోన్ చర్చి, నర్సాపురం



**రెవ. ఎ.డి.వి. ప్రసాద్**
టి.వి. స్పీకర్, 'రక్షణ వార్త'
ఆరాధన టి.వి. ఛానెల్
రుస్తుంబాద, నర్సాపురం



**బి. మాణిక్యాలరావు**
సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్(రిటైర్డ్)
రాయపేట, నర్సాపురం



**పాస్టర్ వై. జాన్ కుమార్**
డైరెక్టర్
న్యూలైఫ్ మినిస్ట్రీస్
స్టేషన్‌పేట, నర్సాపురం



**యం. మణిరత్న రాజ్**
డైరెక్టర్ & కరెస్పాండెంట్
రూత్ వొకేషనల్ జూ. కాలేజి
స్టేషన్‌పేట, నర్సాపురం



**బొల్లవరపు విజయభాస్కర్**
అడ్వకేట్ & కౌన్సిలర్
జవదాలపేట, నర్సాపురం



**డా॥ జి. సుగుణరావు**
'ఆంధ్ర రత్నం' అవార్డు గ్రహీత
ఫౌండర్ & ప్రెసిడెంట్ :
గుడ్‌న్యూస్ సోషల్ ఆర్గనైజేషన్,
లక్ష్మణేశ్వరం, నర్సాపురం



**వంగలపూడి బక్కరయ్య**
'సేవా రత్నం' అవార్డు గ్రహీత
జిడియం అడ్మినిస్టేటర్
పబ్లిసిటీ సెక్రెటరీ : టౌన్ కాంగ్రెస్
దేవుని తోట, నర్సాపురం

**స్టూడెంట్స్, టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్**
**బెరాకా వొకేషనల్ జూనియర్ కాలేజి**
రాయపేట, నర్సాపురం - 534 275

**నేర్చుకోండి నేర్పించండి బైబిల్ నాలెడ్జ్ సాంగ్స్. లాగాన్ : www.jeevajalamulu.hpage.com**

# NARSAPUR INSTITUTE OF TECHNOLOGY

LAKSHMANESWARAM, NARSAPUR-534275, W.G.Dt., A.P - Phone : 08814-273456, 274456, Cell : 94403 36321 Web : www.nitn.ac.in






COURSES : CIVIL EEE ECE CSE MECH



Johnson Medidi
Chairman



M.D. Sudheer Kumar
Correspondent



M.C. Sobha
Secretary

EAMCET Code : NITL



## సువార్త యోధులకు శుభాకాంక్షలు

భారత దేశంలోనే కాకుండా ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలు పర్యటించి ఎంతో భారంతో, బాధ్యతతో సువార్త ప్రకటించి, సంఘాలు స్థాపించి క్రీస్తురాజ్య వ్యాప్తిలో అలుపెరుగని పోరాటం చేస్తున్న మా ప్రియ దైవ సేవకులు, బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవ. డా॥ వి. సజీవరావుగారు, శ్రీమతి సరోజ సజీవరావుగారు మరియు వారి తనయుడు జీవరత్నం బాబు 2010 ఆగష్టు 15వ తేదిన అమెరికా ప్రయాణమై సుమారు మూడు వారాల పాటు అనేక సభలలో, సమావేశాలలో పాల్గొని దేవుని వాక్యపరిచర్య చేయనైయున్న శుభతరుణంలో వారికి ఇవే మా శుభాకాంక్షలు.

దేవుడు వారికి క్షేమకరమైన ప్రయాణాలను అనుగ్రహించి, పరిచర్యలో బలముగా వాడుకోవాలని ప్రార్థిస్తున్నాము.

సంఘ విశ్వాసులు, పెద్దలు, క్రైస్తవ నాయకులు, శ్రేయోభిలాషులు



## సత్య సువార్త

Watch the programme on Subhavartha TV Channel every Thursday

ప్రతి గురువారం ఉ॥ 8 నుండి 8:30 వరకు

ఫోన్ : 08814-223250

సెల్ : 9866453635

25 వసంతాలుగా యువతీ యువకుల మధ్య పరిచర్య చేస్తున్న అనుభవంతో
'టీన్ మిషన్ ఇన్ ఇండియా' వారి నూతన ప్రారంభం

## టి.ఎమ్.ఐ ఒకేషనల్ జూనియర్ రెసిడెన్షియల్ కాలేజ్

(రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ)

కోర్సులు :

- నర్సింగ్ (ఫిమేల్)
- కంప్యూటర్స్
- కన్‌స్ట్రక్షన్స్ ఇన్ ఇంజనీరింగ్





ప్రత్యేకతలు :

- ఆహ్లాదకర వాతావరణం
- విశాలమైన ప్రాంగణం
- నూతనంగా నిర్మించబడిన భవనాలు
- క్రమశిక్షణ
- ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ
- ఆత్మీయ స్థితిగతుల అభివృద్ధి

గమనిక : దైవ సేవకులైనవారి బిడ్డలకు ప్రత్యేక ప్రాధాన్యత.

ఫోన్ :
9440174820,
08676-259920, 259820

వివరాలకు సంప్రదించండి :
కరెస్పాండెంట్
ఇంఎమ్ఐ ఒకేషనల్ జూనియర్ కళాశాల
ఆత్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా

# ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ - నర్సాపురం మండల నూతన కమిటీ

## ALL INDIA CHRISTIAN COUNCIL (AICC)- NARSAPUR MANDAL COMMITTEE



| | |
|---|---|
| బిషప్ డా॥ బి.సుగుణరావు | గౌరవ అధ్యక్షులు |
| అపో॥ కె. ఏలియారాజు | అధ్యక్షులు |
| బ్రదర్ వి.శ్యామ్ సుధాకర్ | కార్యదర్శి |
| మినిస్టర్ సిహెచ్ జాన్‌బాబు | కోశాధికారి |
| డా॥ జి. సుగుణరావు | ఉపాధ్యక్షులు |
| బ్రదర్ వి. జక్కరయ్య | ఉపాధ్యక్షులు |
| పాస్టర్ పి. బుజ్జిబాబు | ఉపాధ్యక్షులు |
| పాస్టర్ జి. శ్యామ్ | సహాయ కార్యదర్శి |
| పాస్టర్ వి. దాన్‌కుమార్ | ఉప కోశాధికారి |

మిగతా కార్యవర్గ విస్తరణ త్వరలో జరుగును. అలాగే మైనారిటీ క్రైస్తవులకు ప్రభుత్వం ప్రకటించిన వివిధ పథకాల గురించిన అవగాహన సదస్సు త్వరలోనే నిర్వహించబడును.
రండి! మన హక్కులను కలసికట్టుగా సాధించుకుందాం! కాపాడుకుందాం!!





# దివంగత బిషప్ జాన్ ములగాడ

## ప్రథమ సంస్మరణ మరియు విగ్రహావిష్కరణ సభ దృశ్య మాలిక

(వార్త 9లో)

### ఆ మహనీయుని సేవలు మరువలేనివి

### దివంగత బిషప్ ములగాడ విగ్రహావిష్కరణ సభలో ప్రముఖులు


















# రాజమండ్రిలో రికార్డు స్థాయిలో క్రైస్తవ సామూహిక వివాహాలు

## హాజరైన రాజకీయ ప్రముఖులు ప్రభుత్వ అధికారులు క్రైస్తవ నాయకులు ఘనంగా ఏర్పాట్లు





PDART/AD/APSPF/EG

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా*

**రాజమండ్రి** (తూ॥గో॥జిల్లా) : అనేక మంది దైవజనులు, రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఆయా సంఘాల విశ్వాసులు, బంధుమిత్రుల సమక్షంలో 49 పేద క్రైస్తవ జంటలు ఒక్కటయ్యాయి. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పుణ్యమా అని ఏర్పాటైన ఏపీ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ (ఏపీసిఎమ్ఎఫ్‌సి) ఆర్థిక సహాయంతో ఈ 'సామూహిక వివాహాల కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. స్థానిక ఏవీ అప్పారావు రోడ్‌లోని షాలోమ్ చర్చి ఆవరణలో గత నెల10వ తేదిన జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏపీసిఎమ్ఎఫ్‌సి వారు ఒక్కొక్క జంటకు రూ. 15వేలు ఆర్థిక సహాయమందించింది.

ఏపీసిఎమ్ఎఫ్‌సి మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున హాజరయ్యారు. జిల్లా అధికారులు ఆర్డీఓ చల్లా వినయ్ మోహన్, అర్బన్ తహసీల్దార్ ఎస్.మల్లిబాబు, ప్రకాశం నగర్ సి.ఐ గంగరాజులు పాల్గొన్నారు. ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీలు కచ్చా జార్జి విక్టర్, బలశాలి ఇందిర, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు,రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, స్థానిక కార్పోరేటర్ కంచుమర్తి చంటిలు హాజరై కొత్త జంటలను ఆశీర్వదిస్తూ ప్రసంగించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో ప్రతి జంటకు బంగారు తాళిబొట్టు (సిలువ ఉన్న చైను), ఉంగరంతోపాటు రూ. 3వేలను చెక్కు రూపంలో అందజేశారు. ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు, పాస్టర్స్ ఫెలోషిప్ తరపున రాష్ట్ర అధ్యక్షులు రెవ. ప్రతాప్ సిన్హా కొమానపల్లి, జనరల్ సెక్రటరీ బ్రదర్ మేడిది జాన్సన్, ట్రజరర్ రెవ.కె. ప్రేమ్‌దర్శన్, జిల్లా జనరల్ సెక్రటరీ రెవ. డేనియల్ పాల్, పశ్చిమగోదావరి జిల్లా ట్రెజరర్ రెవ. ఎం.జె. ప్రేమ్ కుమార్, రాజమండ్రి రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు రెవ.ఆర్థర్ ప్రసాద్, రాజమండ్రి స్క్రిప్చర్ యూని యన్ ప్రెసిడెంట్ శ్రీమతి సునీతా సిన్హా తదితరులు ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సాంప్రదాయ పద్ధతిలో ప్రతి జంట వద్ద ఒక పాస్టర్ ఉండి, జంటలతో ప్రమాణాలు చేయించి మంగళసూత్రధారణ, ఉంగర ధారణ చేయించారు. పేద క్రైస్తవులు ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ ఆర్థిక సంస్థ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున సామూహిక వివాహ కార్యక్రమానికి హాజరైన ఏపీసిఎమ్ఎఫ్‌సి ఎం.డీ సుధీర్ పేర్కొన్నారు. తమ శాఖ మంత్రి అహ్మదుల్లా తరపున శుభాకాంక్షలు అందజేశారు. అన్ని జిల్లాల్లో పేద క్రైస్తవులకు సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆ దంపతుల ఆర్థిక చేయూతకు వివిధ ఉపాధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వారికి పుట్టిన బిడ్డకు ఒకటో తరగతి నుంచే సహకారం అందించే పథకాలు కూడా ఉన్నాయన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రతాప్‌సిన్హా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంలో సంగం బంగారానికే ఖర్చయ్యిందన్నారు. మూడు వేల రూపాయిలు ప్రతి జంటకు అందించే ఏర్పాటు చేశామన్నారు. ఇంకా వారి కొత్త కాపురానికి చేయూతనివ్వాలని అడిగిన వెంటనే ఎమ్మెల్యేలు చందన రమేష్, రౌతు సూర్య ప్రకాశరావులు వధూవరుల వస్త్రాలకు కొంత సహాయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త జంటలకు ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ చేతులమీదుగా వంట సామగ్రిని లాంఛనంగా పంపిణీ చేయించారు. రూ. 3 వేల చెక్కును ఎమ్మెల్మే రౌతు సూర్యప్రకాశరావు చేతుల మీదుగా అందించారు. పెళ్ళి అనంతరం నూతన వధూవరులతో పాటు వారి బంధువులకు ప్రత్యేక విందును ఏర్పాటుచేశారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ రెవ. డా॥ రైమా జుహాని హాలోనెల్, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.శుభాకరశాస్త్రి, జిల్లాపాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ రెవ.కరుణాకర్, రాజమండ్రి రూరల్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.గిద్యోను, రాజమండ్రి రాజమండ్రి వైయంసిఎ ప్రెసిడెంట్ రెవ.జాన్ ఎలీషా, జిల్లా మైనారిటీ కార్పోరేషన్ ఎం.డి. అక్రమ్ ఆలీ, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ రెవ. సుధీర్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, ఓయస్జీసీ జనరల్ మేనేజర్ జె.ఎ.కుమార్, దాసి వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్‌లో స్పీడ్ పెంపు

**ఏలూరు** : బిఎస్ఎన్ఎల్ బ్రాడ్ బ్యాండ్‌లో బీబీ హోమ్ కంబో యూఎల్ఎఫ్ 900 అనే పథకంలో 8 జిబీ డౌన్‌లోడ్ స్పీడ్ 512 కేబీపీఎస్ నుంచి 4 ఎంబీపీఎస్ స్పీడ్‌కు పెంచామని జీఎం ఎల్. అనంత రామ్ తెలిపారు. యుఎల్ఎఫ్ 100 పథకంలో 1 ఎంబీపీఎస్ స్పీడ్‌తో 8 జీబీ నుంచి 15 జీబీ వరకు, యుఎల్ఎఫ్ 1350 పథకంలో 2 ఎంబీ పీఎస్ స్పీడ్‌తో 15 జీబీ నుంచి 20 జీబీ వరకు పెంచామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కస్టమర్ సర్వీసు సెంటర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు




ప్రార్థించండి

మా కుటుంబ జీవితం ఫలభరితంగా దేవుని సేవలో ముందుకు సాగునట్లుగా దయతో మా గురించి ప్రార్థించ వలసినదిగా 'క్రైస్తవ సమాజం' పాఠకులను సవినయంగా కోరుచున్నాము.

**జి. కిరణ్ బాబు, శ్రీమతి వనజ కుమారి**

**చాగల్లు, ప॥గో॥జిల్లా. సెల్ : 9949721985**

ప్రార్థించండి


# ఆత్కూరులో ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం

'లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం', 'టీన్ మిషన్ ఇన్ ఇండియా'(టిఎమ్ఐ) సంయుక్తంగా పేద రోగుల కోసం ఈ నెల 18న కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు సమీ పంలోని అప్పారావుపేట, హరిజన పేటలలో ఉచిత ఆయు ర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. (టిఎమ్ఐ) డైరెక్టర్ రెవ. పి.సుధాకర్ గన్నవరం లయన్స్ క్లబ్ అధ్యక్షు నిగా ఎన్నికయ్యాక మొట్టమొదటిగా ఈ వైద్య శిబిరం నిర్వహించడం విశేషం. ఎంతో మంది పేదలైన రోగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఆయుర్వేద మందులతో ఉపశమనం పొందారు. ఇతర మెడికల్ క్యాంపులకు భిన్నంగా ఈ ఆయుర్వేద వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మహిళా వైద్యాధికారిణిలు డా॥ భాగ్య లక్ష్మి, డా॥ పద్మావతి, డా॥రాణి తదితరులు పాల్గొని రోగులకు వైద్య సేవలందించారు.

టిఎమ్ఐ ఏ కార్యక్రమం చేపట్టినా విజయ వంతం అవుతుందని ఈ కార్యక్రమం మరోసారి రుజు వుచేసింది. భవిష్యత్తులో 'టీన్ మిషన్ ఇన్ ఇండియా' ద్వారా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు జరగాలని ప్రార్థన చేద్దాం.


ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

**ది హెబ్రోను బైబిల్ కాలేజ్ ఆఫ్ థియాలజి**

**THE HEBRON BIBLE COLLEGE OF THEOLOGY**

Approved by The Hebron Open University of Christian Research and Training.
Govt. Regn. No. 138/06, (Autonomous) India and International USA

**C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,**

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

**127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.**

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. **యం.డబ్ల్యు. జోబ్,** B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, **విజయవాడ-520 003**
**ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167**



**వివాహ శుభాకాంక్షలు**




**రత్నం ఫ్రాన్సిస్ -మిఖాయేలమ్మ దంపతుల వైవాహిక జీవితం మునుముందు ఇంకా అనేక మందికి ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తూ..**

మోస్ట్ రెవ॥ బిషప్ ఆర్, హ్యారి సెబాస్టియన్ (AIIC)
రెవ॥ నన్నెపోగు మాథ్యూస్ (VPF ప్రెసిడెంట్)
రెవ॥బి. అబ్రహాం ( VCPPF ప్రెసిడెంట్)
పాస్టర్ మారే సాల్మన్‌రాజు, పాస్టర్ గాళ్ళ శ్యాంబాబు
గుడికందు కీర్తన, పేటేటి సాల్మన్‌రాజు
హరిబాబు, ఆషాలత


**ప్రతీ సంఘ నాయకత్వం తమ ఎస్సీ జాబిత సభ్యులకు వాక్కపు కౌన్సిలింగ్ యివ్వాలి, వివరణకై : http://tinyurl.com/29aajua**

**తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com**

# పేపర్ మిల్లుకు అక్రమంగా బైబిళ్ళు తరలింపు వ్యవహారం పట్టించుకోని ప్రభుత్వం

## క్రైస్తవుల మనోభావాలు లెక్కచెయ్యని వైనం

### రాజమండ్రి ప్రెస్ మీట్‌లో క్రైస్తవ నాయకులు

పవిత్ర గ్రంథమైన బైబిల్‌ను పేపరు తుక్కుగా మార్చి శ్రీకాకుళం జిల్లా రేగడి మండలంలోని కేవీఆర్ పేపరు మిల్లుకు అక్రమంగా తరలిస్తున్న ఘటన క్రైస్తవుల మనోభావాలను రాజమండ్రిలో ఏర్పాటు చేసిన క్రైస్తవ నాయకుల ప్రెస్ మీట్‌లో ప్రముఖ క్రైస్తవ నాయకులు పాల్గొని ప్రభుత్వ ఉదాసీన వైఖరిని దుయ్యబట్టారు.



ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న రెవ. ప్రతాప్ సిన్హా, జాన్సన మేడిది, డిఎస్‌విఎస్ కుమార్, రెవ. ఆర్థర్ ప్రసాద్, జుహాని హాలోనెన్ తదితరులు

తీవ్రంగా దెబ్బతీసిందని, ఈ వ్యవహారంలో కీలక ఆధారాలున్నప్పటికీ పోలీసులు ఏ ఒక్కరిపైనా తగిన చర్యలు తీసుకోలేదని ఈ వ్యవహారం వెనుక సీయం రోశయ్య బంధువైన కేవీఆర్ పేపర్ మిల్లు యాజమాని ఉండడమే కారణమని రాష్ట్ర పాస్టర్ల సంఘ అధ్యక్షులు రెవ. ప్రతాప్ సిన్హా కొమానపల్లి మీడియా సమావేశంలో అన్నారు. ఆగష్టు 14వ తేదిన

శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ. డిఎస్‌వీఎస్ కుమార్ మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికి సిబిఐ ఎంక్వయిరీ వేసే ప్రభుత్వం యావత్ క్రైస్తవుల మనోభావాలకు సంబంధించిన ఈ వ్యవహారంలో వివక్ష చూపిందని కలెక్టరు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు.

ఒకసారి జరిగిన పొరపాటుకు క్రైస్తవులు క్షమించారని అది అలుసుగా తీసుకొని బైబిళ్ళను అట్టలు చించి మరీ మిల్లుకు రప్పించుకోవడం క్రైస్తవుల సహనాన్ని మిల్లు యాజమాన్యం పరీక్షిస్తోందని, లారీ యాజమాన్యం కీలక ఆధారాలు ఇచ్చినా ఇంకా 30 లారీల సరుకు ఎక్కడ ఉందో పోలీసులు కనుగొ లేకపోవడం వారి అసమర్ధత అనుకోవడానికి వీల్లేదని ఏమాత్రం సరైన ఆధారాల్లేని కేసులనే ఇట్టే ఛేదించగల సత్తా ఉన్న మన పోలీసులు ఇన్ని ఆధారాలున్న ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో, ఎవరు దీని వెనుక ఉండి నడిపిస్తున్నారో తెలియాలన్నారు. హైదరాబాద్ వెళ్ళి పోలీసు ఉన్నతాధికారులను కలిసినా ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా దోషులెవరో తేల్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ మరియు తూర్పుగోదావరి జిల్లా పాస్టర్ల సంఘం న్యాయ సలహాదారు రెవ. టి. ఆర్థర్ ప్రసాద్ అన్నారు.

ఏపీ స్టేట్ పాస్టర్స్ జనరల్ సెక్రటరీ రెవ. మేడిది జాన్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం మా ఆవేదనను గుర్తించి త్వరిత గతిన ఈ విషయమై ఎంక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు. తూ॥గో॥జిల్లా ఎఐసీసీ ప్రెసిడెంట్ రెవ. జూహాని హాలోనెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి క్రైస్తవుల పట్ల ఇంత నిర్లక్ష్యం పనికిరాదని, అదే మా ముస్లిం సోదరులకో, హిందూ సోదరులకో జరిగివుంటే పరిస్థితి ఏ విధంగా ఉండేదో అందరికీ తెలిసిందేనని ఇప్పటికైనా ప్రభుత్వం త్వరిత గతిన ఎంక్వయిరీ చేపట్టకపోతే భవిష్యత్తులో 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్', 'ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్' మరియు అన్ని దళిత, దళిత క్రైస్తవ సంఘాలతో కలుపుకొని ముందుకు సాగుతుందన్నారు.

# ఎఐసిసి పశ్చిమగోదావరి జిల్లా ప్లీనరీ


బిషప్ ఎమ్.జగ్జీవన్ జిల్లా అధ్యక్షులు

*(12వ పేజీ తరువాయి)* దళిత ఉద్యమ నాయకులు సిహెచ్ క్రాంతి మాట్లాడుతూ సమాజంలో దళిత, దళిత క్రైస్తవ ఉద్యమ నిర్మాణంలో క్రైస్తవ సంఘ నాయకులు గురుతర బాధ్యత వహించాలని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి నడుం కట్టాలన్నారు. 'స్వర్ణదీపిక' సంపాదకులు బి. శివాజీ రాజు మాట్లాడుతూ క్రైస్తవ ఉద్యమాలు నేడు వ్యక్తుల చుట్టూ తిరుగుతున్నాయని, కొందరు వ్యక్తిగత స్వార్థంతో ఉద్యమాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఉద్యమాలకోసం ఏర్పాటు చేసుకున్న సమావేశాలన్నీ విందు భోజనాలతో ముగిసి పోతున్నాయే తప్ప ఫలితాలు ఆశించినంతగా ఉండటం లేదన్నారు. పెద్దలు ఎన్నిసార్లు భోజనాలు పెట్టి ఎన్నిసార్లు రమ్మన్నా తామంతా వచ్చి చక్కగా భోంచేసి వెళ్ళడానికి ఎవరికీ ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. అయితే స్వార్థ రాజకీయాలతో ఉద్యమాలు నీరుగార్చవద్దన్నారు. అనంతరం 'క్రైస్తవ సమాజం' సంపాదకులు వి.శ్యామ్ సుధాకర్ మాట్లాడుతూ క్రైస్తవుల ఉద్యమాలు ఫలితాలు లేనివిగా ఉండిపోవడానికి ముఖ్య కారణాన్ని వివరిస్తూ డబ్బున్నవాళ్ళ చేతుల్లోకి ఉద్యమం వెళ్ళిపోయిందని, ఉద్యమం చేద్దామనుకున్న వాడు పొట్ట చేతబట్టుకోవడమే తప్ప తన హక్కుల సాధనకోసం ఆలోచించే వీలు చిక్కడం లేదన్నారు. కనుక క్రైస్తవులలో ధనవంతులైనవారు పోరాడగల్గిన వారికి బేషరతుగా చేయూతనిస్తే ఫలితాలుంటాయన్నారు. అలాగే క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా కోట్లాది నిధులు ప్రభుత్వం మనకు కేటాయించిందని ప్రతి నాయకుడు చెపుతున్నా, పత్రికల్లో పెద్ద పెద్ద అక్షరాల్లో ప్రచురించబడుతున్నా ఆ నిధులు ఎలా పొందాలో ఏ ఒక్కరికీ ఎవరూ తెలియజెప్పడం లేదని, ఇది కడు దయనీయమైన పరిస్థితి అన్నారు. సామాన్య క్రైస్తవుడు కూడా స్వేచ్ఛగా వెళ్ళి వాటిని ఎలా పొందుకోవాలో తెలుసుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతి క్రైస్తవునికి వాటిని ఎలా పొందుకోవచ్చో తెలియజెప్పాల్సిన బాధ్యత ఆ సంస్థతోబాటు ప్రతి క్రైస్తవ నాయకునిపై ఉందన్నారు. క్రైస్తవ వార్తా పత్రికలను క్రైస్తవ నాయకులు గౌరవించాలని, వాటి ద్వారా ఎంతో విలువైన సమాచారం అందిస్తున్నప్పటికీ అది తమకు సంబంధించింది కాదన్నట్లుగా ఉంటే అది తమను తాము అగౌరవపరచుకున్నట్లేనన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి రెవ. ఎమ్.జె ప్రేమ్ కుమార్, కృష్ణా జిల్లా ఎఐసిసి అధ్యక్షులు ఎమ్‌డబ్ల్యు జోబ్, ఎఐసిసి రాష్ట్ర యూత్ కార్యదర్శి యు. రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎమ్. జగ్జీవన్, విజయ్ వైద్య విద్యా సంస్థల ఛైర్మన్ టి. అర్జునరావు, శ్రీకాకుళం ఎఐసిసి నుండి మానుకొండ ఫ్రెడ్రిక్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

హాజరైన ప్రముఖులందరినీ ప్లీనరీ కార్యవర్గంవారు శాలువాలతోను, పుష్పగుచ్ఛాలతోను, పూలమాలలతోను, మెమెంటోలతోను సత్కరించి తమ గౌరవాన్ని చాటారు.

సుమారు దశాబ్ద కాలంగా జిల్లాలో ఎఐసిసి అన్ని ప్రాంతాలలో సుపరిచితంగా ఉందంటే దానికి ముఖ్య కారకులు ప్రస్తుత జిల్లా ఎఐసిసి ప్రెసిడెంట్ బిషప్ ఎమ్.జగ్జీవన్ అంటే అతిశయోక్తి కాదు. రెట్టించిన ఉత్సాహంతో ఇటీవల ఈ జిల్లా ప్లీనరీ కోసం ఎంతో కృషిచేసి అనేక మండలాలు స్వయంగా తిరిగి ఎఐసిసి ని జిల్లాలో ఉత్తేజపరచడమే కాకుండా జిల్లా శాఖకు రాష్ట్ర స్థాయిలోనే మంచి గుర్తింపును తెచ్చారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి జిల్లా శాఖను ఒక ఆదర్శవంతమైన శాఖగా తీర్చి దిద్దేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఆయన 'క్రైస్తవ సమాజం'తో అన్నారు.

**సైడ్ లైట్స్ :**

- నిర్వాహకులు ఊహించిన దానికంటే మూడు రెట్లు జనం అధికంగా రావడంతో సమావేశ మందిరం క్రిక్కిరిసిపోయింది. ఒక దశలో కుర్చీల సరిపడక ముఖ్యులైవారు కూడా సర్దుబాట్లు చేసుకో వలసి వచ్చింది.
- అదే విధంగా భోజనాల విషయంలో కూడా జరిగేసరికి అనేక మంది దగ్గరలోని హోటళ్ళలో భోంచేసారు.
- ఈ ప్లీనరీ సమాచారం జిల్లా కేంద్రమైన ఏలూరు క్రైస్తవ నాయకులకు సరిగా అందకపోవడంతో జిల్లా కేంద్రం నుండి క్రైస్తవ నాయకులెవరూ ప్లీనరీలో పాల్గోలేదు.
- జిల్లా అంతటా వర్షం కారణంగా అనేక మంది ఆలస్యంగా ప్లీనరీకి రావడంతో గంటన్నర ఆలస్యంగా ప్రారంభమయ్యింది. దాంతో అనేక అంశాలను మాట్లాడాలని సిద్ధపడి వచ్చిన ప్రముఖులు కొందరు వారు చెప్పాలనుకున్నవి చెప్పకుండానే తమ ప్రసంగాలను కుదించుకో వలసి వచ్చింది.
- వక్తల నుండి ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని ఆశతో వచ్చినవారందరికీ నిరుత్సాహమే మిగిలిందని హాజరైనవారనేక మంది తమ నిరాశను తెలియజేశారు.

# కీలక నేతలతో ఎఐసిసి జిల్లా సమావేశం

## ఏర్పాటైన మండలాల నూతన కమిటీలు

రాష్ట్ర జనాభాలో క్రైస్తవుల శాతం అధికంగా గల జిల్లాల్లో ప్రముఖమైనది పశ్చిమ గోదావరి జిల్లా. సువార్త ఉద్యమమైనా, సాంఘిక ఉద్యమమైనా క్రైస్తవులు చేపట్టే ప్రతి ఉద్యమానికి ముందువరుసలో నిలిచిన ఘనత ఈ జిల్లాకుందనడం అతిశయోక్తి కాదు. ఆగష్టు 4న తణుకు పట్టణంలో 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఎఐసీసీ) చేపట్టిన జిల్లా ప్లీనరీకి కూడా అనూహ్య స్పందనే వచ్చింది. అందుకే ఎఐసిసిని జిల్లాలో మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కమిటీ కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఆగష్టు 16వ తేదిన తణుకు స్పిరిట్ అండ్ లైఫ్ చర్చిలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎఐసిసి జిల్లా అధ్యక్షులు బిషప్ యం. జగ్జీవన్, ఎఐసిసి రాష్ట్ర యూత్ వింగ్ కార్యదర్శి రెవ. ఉందుర్తి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యింది. ఈ సమావేశంలో జిల్లాలోని సుమారు 36 మండలాల నుండి నాయకులు హాజరై మండల స్థాయి కమిటీలను నూతనంగా ఏర్పాటు చేయడం మరియు దళిత, దళిత క్రైస్తవ యువతను నిర్మాణాత్మకంగా క్రైస్తవ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడం బిషప్ జగ్జీవన్, ఎఐసిసి ఇంటలెక్చువల్ సెల్ ప్రెసిడెంట్ క్రాంతి, స్టేట్ యూత్ సెక్రటరీ యు.రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ద్వారా క్రైస్తవులకు లభించే పథకాలను వివరించే కరపత్రాన్ని ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి ఎం.జె.ప్రేమ్ కుమార్ చదివి వివరించారు. మైనారిటీ ఈ కార్యక్రమంలో జిల్లాలోని సుమారు 36 మండలాల నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వచ్చే సంచికలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీలను ఫోటోతో సహా ప్రచురించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# బోగస్ పెళ్ళి లైసెన్సులిచ్చేవారిని నిలదీయండి

## బిషప్ హ్యారి సెబాస్టియన్ పిలుపు

*బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విజయవాడ*

**పిడుగురాళ్ళ** (గుంటూరు జిల్లా) : ఇండిపెండెంట్ పాస్టర్లకు వివాహ లైసెన్సులిచ్చే కార్యక్రమం పిడుగురాళ్ళ ఎస్వీఎస్ కళ్యాణమండపం హాలులో పాస్టర్ జయప్రకాష్‌చే ఆగష్టు 4వ తేదిన ఏర్పాటు చేయబడింది. అతి తక్కువకే పెళ్ళిళ్ళు చేసే అధికార పత్రాలు చేజిక్కించుకోవాలని 'పేరాశ'తో సేవకులు, కుహనా సేవకులు వెరసి 150 మంది వరకు హాజరైన ఈ కార్యక్రమం ఘోరంగా బెడిసి కొట్టింది. కొన్ని కంటి తుడుపు ఆధారాలు ఆంధ్రాసేవకులకు చూపించి, వీరలవెల్లో డబ్బులు దండుకోవడానికి తమిళనాడు, నెల్లూరు నుండి 'ఇండియన్ నేషనల్ అపోస్తలిక్ డయాసిస్ (ఐఎన్ఎ) అండ్ థియలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ' అధినేతనని ప్రకటించుకుంటున్న బిషప్ మారన్ టీమ్‌లోని కొర్నెలి, శోభన్‌బాబు, జయ ప్రకాష్, తదితరులను పోలీసులు అరెస్ట్ చేసారు. పోలీసుల రాక పసిగట్టి అప్రమత్తమైన ఐఎన్ఎ బిషప్ మారన్ పరారవ్వడం గమనార్హం. ఆనక ఐఎన్ఎ టీమ్‌వాళ్ళు క్షమాపణ కోరి రాజీపడి, స్వంత పూచీకత్తుపై విడుదలయ్యారు.

ఇలాంటివారు వస్తే నిలదీయమని 'ఆలిండియా ఇండిపెండెంట్ చెర్చెస్(ఎఐఐసి) డయాసిస్ ఛైర్మన్ బిషప్ హ్యారీ సెబాస్టియన్ గుంటూరులో జరిగిన ఒక సమావేశంలో ఇండిపెండెంట్ పాస్టర్లకు పిలుపునిచ్చారు. జూలై 24 వ తేదిన తెనాలిలోని ఓ నర్సింగ్ కాలేజీలో పాస్టర్ ప్రభుదాస్ ద్వారా జరిగిన ఐఎన్ఎ సదస్సులోని అనుమానాస్పద పరిస్థితుల్ని శంఖించి 'ఆలిండియా ఇండిపెండెంట్ చెర్చెస్' టీమ్ వారు పోలీసులకు పిర్యాదు చేయడంతో ఐఎన్ఎ వారి బండారం బయటపడింది. తస్మాత్ జాగ్రత్త!

# అంతియొకయ ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించిన సిస్టర్ విమలారెడ్డి

**ధవళేశ్వరం**(తూ॥గో॥జిల్లా) : కొంతమూరు వాంబే కాలనీలో అంతియొకయ



ప్రార్థనా మందిరాన్ని దివంగత ముఖ్యమంత్రి డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరి, దైవసేవకురాలు బి.విమలారెడ్డి ఆగష్టు 16వ తేది సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరైతే తమ్మునుతాము తగ్గించుకొని ప్రార్థన చేస్తారో వారి హృదయాల్లో దేవుడు ఉంటారన్నారు. ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకా శరావు తదితరుల మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ తరచూ తమతో ప్రజలకు దేవుడి పాలన అందిచాలనే వారని, దేవుడి పాలన అందించిన ఆయన ప్రజల హృదయాల్లో శాశ్వాతంగా నిలిచిపోయారన్నారు. ఏఐసీసీ మీడియా ఇన్‌చార్జి గుత్తుల సాల్మన్ దొర, కార్పోరేటర్లు భీమవరపు వెంకటేశ్వర రావు, వాకచర్ల కృష్ణ, యుసిఎ కార్యదర్శి స్టీవెన్ సన్, అంతియోకయ ప్రార్థనా మందిర వ్యవస్థాపకుడు జి.ప్రభుదాస్ పాల్గొన్నారు.

# ఏలూరులో ఆకట్టుకున్న శాంతి యాత్ర

దేశం శాంతితో సమైక్యంగా వర్థిల్లాలని 'ఏలూరు సిటీ పాస్టర్స్ కౌన్సిల్' శాంతి యాత్ర నిర్వహించింది. 64వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ భక్తిని చాటుతూ ప్రత్యేక ప్రార్థనలు చేసిన వైనం అత్యంత ఆకర్షణగా నిలిచింది. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ నుండి వసంత మహల్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్‌కు చేరుకొని మానవహారం నిర్వహించారు. విశ్వాసులంతా నడి రోడ్డుపై మోకాళ్ళమీద ఉండి దేశం శాంతి సమాదానాలతో వర్ధిల్లాలని భారత పౌరులంతా శాంతి కాముకులై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలుత సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ ఫాదర్ బాల జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పాస్టర్స్ కౌన్సిల్ ఏటేటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా ఉందన్నారు. లోకంలో శాంతి స్థాపనకు ప్రభువు చేసిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమం రూపకల్పన చేసిన 'యేసే పరిష్కారం' టి.వి. వర్తమానికులు బ్రదర్ కారుపాటి శాంతి సాగర్‌ను ప్రత్యేకంగా అభినందించాలి. 'పాస్టర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎన్.జాన్సన్ అందర్నీ కలుపుకొని ఏర్పాటు చేసిన ర్యాలీలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ముఖ్యంగా కర్మేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ. ఎబినేజర్ శాస్త్రి, ఇసిబిసి డైరెక్టర్ రెవ. పి. జీవన్ కుమార్, జయరాజు తదితరులు ర్యాలీ మధ్యలో చేసిన ఉపన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కుంతీ దేవి నర్సింగ్ విద్యార్థినులు, డెంటల్ కాలేజీ విద్యార్థులు, 'ఈస్ట్ కోస్ట్ బైబిల్ కాలేజీ' విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక పాటలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

### ర్యాలీకి డుమ్మా కొట్టిన సేవకులు

నగరంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి క్రైస్తవ నాయకులమని చెప్పుకునే చాలా మంది దైవసేవకులు హాజరు కాకపోవడం విచారకరం. క్రైస్తవుల్లోనే ఇలాంటి గ్రూపు తగాదాలున్నాయని పలువురు చర్చించుకున్నారు. ఏడాదికి ఒకసారి జరిగే ఇలాంటి దీవెనకరమైన కార్యక్రమాన్నైనా అందరూ కలసి నిర్వహిస్తే బాగుండునని అంటున్నారు. వీరిలో వీరి మధ్య శాంతి సమాదానాల్లేకుండా శాంతి ర్యాలీ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఎవరికీ అంతుచిక్కని మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉంది.

# ఎఐసిసి పశ్చిమగోదావరి జిల్లా ప్లీనరీకి విశేష స్పందన

- జిల్లా నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన క్రైస్తవ నాయకులు
- నిర్వహకుల అంచనాలకు మించి హాజరు
- ఆహ్వాన పత్రికలో ముందుగా ప్రకటించిన కొందరు అతిథులు హాజరు కాకపోవడంతో నిరుత్సాహపడిన సభికులు
- క్రైస్తవుల ఐక్యతపై షరా మామూలుగా సాగిన వక్తల ప్రసంగాలు
- క్రిస్టియన్ మైనారిటీ నిధులు అర్హులైన అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలని క్రైస్తవ సంఘాల నాయకుల డిమాండ్
- భవిష్యత్ కార్యాచరణపై కసరత్తు ప్రారంభించిన ఎఐసిసి జిల్లా శాఖ

**తణుకు** (ప॥గో॥జిల్లా) : 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఎఐసిసి) పశ్చిమగోదావరి జిల్లా ప్లీనరీ–2010 కి నిర్వహకుల అంచనాలకు మించి జిల్లా నలుమూలల నుండి క్రైస్తవ సంఘ నాయకులు, దైవ సేవకులు తరలివచ్చారు. ఆగష్టు 4వ తేదిన పశ్చిమగోదావరి జిల్లా తణుకు హోటల్ శ్యామ్ ఇంటర్నేషనల్ సమావేశ మందిరంలో ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి కాంద్రు ప్రభుకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఎఐసిసి రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు కృష్ణా, తూర్పుగోదావరి, శ్రీకాకుళం తదితర జిల్లాల నుండి సదరు జిల్లాల ఎఐసిసి నాయకులు పాల్గొన్నారు. ఆహ్వానించబడినవారిలో కొందరు ప్రముఖులు కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోవడం సభికులను నిరుత్సాహానికి గురిచేసింది.

క్రైస్తవులకు ఏ సమస్య వచ్చినా పార్టీలకు అతీతంగా తన పోరాటం ఉంటుందని, క్రైస్తవ సంఘ సేవకుల పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని, తాను తన నియోజక వర్గం లో ఏ కార్యక్రమం చేసినా స్థానిక క్రైస్తవ సంఘానికి కూడా ప్రయోజనం కలిగేలా చేస్తున్నానని కొవ్వూరు ఎమ్మెల్యే టి.వి. రామారావు అన్నారు. ఈ ప్లీనరీ నిర్వహకుల్లో ముఖ్యులైన



బిషప్ జగ్జీవన్ తండ్రిగారు ఇదే ఊరిలో నిర్వహించిన క్రైస్తవ హాస్టల్‌లోనే ఉండి చదువుకున్నానని ఆయన అన్నారు. క్రైస్తవులు ఆర్థికంగాను సామాజికంగాను బలోపేతం కావాలని, ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు సాగాలని ఆదాయపు పన్ను శాఖాధికారి రత్నరాజు అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మెరిపో ప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవులు రాజకీయాల్లోకి రావాలని, ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గోవాలని పిలుపునిచ్చారు. క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ అటు ఆధ్యాత్మికంగానే కాకుండా రాజకీయంగా కూడా ముందుండి తమ హక్కులు సాధించుకోవాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలని, త్వరిత గతిన ఆ సమస్యను పరిష్కరించుకునేందుకు అందరూ కలసికట్టుగా పోరాడాలన్నారు. ఎఐసిసి జిల్లా గౌరవ అధ్యక్షులు బ్రదర్ మేడిది జాన్సన్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం క్రైస్తవులకు ఎన్నో పథకాలను అందజేస్తోందని వాటిని సద్వినియోగపరచుకోవాలన్నారు. క్రైస్తవులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలన్నారు. *(మిగతా 8లో..)*



సన్మానించబడిన పెద్దలతో ఎఐసిసి జిల్లా కమిటీ మరియు ఆయా మండలాల క్రైస్తవ నాయకులు

ప్లీనరీకి హాజరైన వివిధ మండలాల పాస్టర్లు, క్రైస్తవ నాయకులు

PDART/AD/AICC/WG

'క్రైస్తవ సమాజం'లో మీ యాడ్స్ కొరకు : 9963069484

దర్శించండి! దైవాశీర్వాదాలు పొందండి!!
అన్నా డేవిడ్ మినిస్ట్రీస్ సమర్పించు
మార్గం సత్యం జీవం
రక్షణ టి.వి ఛానెల్‌లో...
ఆధ్యాత్మిక కార్యక్రమములు
ప్రతి బుధవారం ఉదయం 7:30 ని
కోర్డినేటర్స్:
సహో॥ టి.మెర్సి అన్నపూర్ణ
కె.వి.విజయమణి
ప్రసంగికులు : రెవ. జి. డేవిడ్ నెల్సన్‌బాబు
పాస్టర్: ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ సంఘం (AELC)
CEO : 'డిక్కు', హైదరాబాద్ సెల్ : 9848185935

ఆత్మదీపం
శుభవార్త టి.వి.ఛానెల్‌లో...
C. GNANA PRAKASH, Advocate
NARSAPUR-534 275

'...క్రీస్తునందు మృతినొందిన మృతులు ధన్యులు.'
అమృత మూర్తికి అశ్రు నివాళి
మాకందరికీ తన అనురాగాన్ని పంచి, దేవుని ప్రేమలో పెంచి అహర్నిశలు మా అభివృద్ధికి పాటుపడిన మా తల్లి సనమండ్ర కరుణమ్మగారు 31 జూలై, 2010 న క్రీస్తునందు నిద్రించియున్నారు.
వారి జ్ఞాపకాలు, వారు విడిచి వెళ్ళిన మాదిరి జీవితం మా మదిలో పదిలం. అవే మాకు ఆదర్శం.
మా తల్లిగారి భూస్థాపన కార్యక్రమానికి, ఆదరణ కూడికకు హాజరై మమ్మును ఓదార్చిన ప్రతి ఒక్కరికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఎల్లప్పుడూ మీ ప్రార్థనలు కోరుకునే మీ...
కీ॥శే॥ శ్రీమతి సనమండ్ర కరుణమ్మ గారు
1915 – 2010
సనమండ్ర బెన్ని కాంతలీల
జ్యేష్ఠ కుమార్డు కోడలు
మరియు మనువరాళ్ళు
అంబాజీపేట, తూ॥గో॥జిల్లా
సనమండ్ర జాకబ్ వివేకవతి
ద్వితీయ కుమార్డు కోడలు
మనుమడు, మనుమరాలు, ముని మనుమలు
నర్సాపురం, ప॥గో॥జిల్లా
సనమండ్ర డేవిడ్ సౌజన్య
తృతీయ కుమార్డు కోడలు
మనుమడు, మనవరాలు
బెహ్రయిన్
ముప్పిడి వివేకవతి సుదర్శనరావు
కుమార్తె అల్లుడు
మనుమలు, మనవరాళ్ళు, ముని మనుమలు
ఆరికిరేవుల, తాళ్ళపూడి మం.

దేవునికి స్తోత్రం
సెల్ : 9505494108

బ్లెస్సింగ్ జూయలర్స్
Only 91.6 KDM
Ph. : 236023 (S), 236643 (R)
Cell : 92478 64200, 98485 36633

వేదాంత విద్యను అభ్యసించాలనుకునేవారికి
'టీన్ మిషన్ ఇన్ ఇండియా' అందిస్తున్న గొప్ప అవకాశం
ఎటువంటి ఫీజులు లేకుండా ఉచిత భోజన వసతులతో
టీన్ మిషన్ ఇన్ ఇండియా
బైబిల్ కాలేజి
కోర్సు : బి. టిహెచ్., (3 సం॥లు)
అర్హత : ఇంటర్ పాస్/ఫెయిల్
మారుమనస్సు పొంది రక్షణ అనుభవం కలిగినవారికి మొదటి ప్రాధాన్యత
ప్రత్యేకతలు :
కేవలం బైబిల్ ట్రైనింగ్ మాత్రమే కాకుండా వొకేషనల్ కోర్సులయందు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.
ఈ సంస్థలో తర్ఫీదు పొందిన ఎంతో మంది యువ దైవసేవకులు నేడు దేశ విదేశాల్లో సేవ చేస్తున్నారు.
త్వరపడండి!
క్లాసులు ప్రారంభం కానున్నాయి
వివరాలకు :
డైరక్టర్, 'టీన్ మిషన్ ఇన్ ఇండియా'
ఆత్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా
ఫోన్స్ : 9440174820, 08676-259920,259820

God is Spirit and they that worship Him must worship Him in spirit . John 4:24
CHRIST BAPTIST CHURCH A/C
Behind Coir Board, Siridisai Nagar
Dowleswaram, RAJAHMUNDRY, E.G.Dt., A.P., India. Ph.: +91 883 2417373
You are welcome to join with us to worship the Lord Jesus Christ
On Every Sunday at 10 a.m

Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)**

# విజయవాడ శాంతి సువార్త మహోత్సవాల దృశ్యమాలిక

## ఆసక్తిగా సాగిన ఆచార్య ఆరార్కే, బ్రదర్ ఏసన్న, డాక్టర్ దేవల వర్తమానాలు


ఆత్మీయ తండ్రి, కుమారులు డా॥ దేవ సహాయం, ఆచార్య ఆరార్కే


సభా వేదికపై ఆచార్య ఆరార్కే బ్రదర్ ఏసన్న


పాటల సిడి విడుదల చేస్తున్న ఆచార్య ఆరార్కే, బ్రదర్ ఏసన్న, బిల్‌మోరియా, డా॥ దేవ


దేవా ఈ సిడిని దీవించు


వాక్యాన్ని వివరిస్తున్న ఆరార్కే


నాల్గవ రోజు సభాధ్యక్షులుగా ఉన్న పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డా॥ జాన్ విక్టర్


సాక్ష్యాన్నిచ్చిన అరుణోదయ ప్రింటింగ్ & పబ్లిషింగ్ అధినేత ఎస్స్ శేషగిరిరావు


గానాలాపన చేస్తున్న డా॥ జాన్ బిల్‌మోరియా


విజయవాడ డిప్యూటీ మేయర్ ఎస్‌పి గ్రిఫ్టన్ కొరకు ప్రార్థించి ఆశీర్వదిస్తున్న డా॥ దేవ


ఎస్స్ శేషగిరి రావు సాక్ష్యాన్ని బట్టి దేవుని స్తుతిస్తున్న డా॥ దేవ


ఆరార్కే వర్తమానానికి ముందు కీర్తన ఆలపిస్తున్న బ్రదర్ యేసుపాదాలు


ఆత్మీయ తండ్రికి చేయూత నిస్తున్న డా॥ దేవ


మహోత్సవాల కోఆర్డినేటర్ ఎఫ్రాయిమ్ దండేల


ప్రార్థిస్తున్న బ్రదర్ శ్యామ్ డేవిడ్, తెలుగు అనువాదం చేస్తున్న బ్రదర్ దేవానంద్


దేవుని మహిమపరుస్తూ పాటలు పాడుతున్న దండేల జూనియర్స్ టీమ్


ఆచార్య ఆరార్కే స్వగ్రామం గోవిందాపురంలో నిర్మిస్తున్న ఈ మందిర నిర్మాణం కొరకు ప్రార్థించండి


ఆచార్య ఆరార్కే స్వగ్రామంలో నిర్మిస్తున్న ఈ మందిర నిర్మాణం కొరకు ప్రార్థించండి


ప్రసంగిస్తున్న డా॥ దేవ


కార్యక్రమాన్ని నడిపిస్తున్న టెలికాం జె.ఇ. బ్రదర్ దేవానంద్


వాక్య ప్రకటన అనంతరం వ్యక్తిగత నిర్ణయాలకు ప్రజలను ప్రార్థనలో నడిపిస్తున్న డా॥ దేవ

